క్లుప్తంగా

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

ఆసిఫాబాద్‌అర్బన్: దేశంలో మీడియా వ్యవస్థకు రక్షణ లేకుండా పోతోందని, కేంద్ర ప్రభుత్వం దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీమంతుల వేణుగోపాల్‌లు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. యూనియన్ కోశాధికారి సతీశ్, నాయకులు కృష్ణంరాజు, రమేశ్, సురేశ్‌చారి, రాధాకృష్ణచారి, ప్రకాశ్‌గౌడ్, శ్రీధర్, రాందాస్, బిక్కాజి, మిలిన్, రాందాస్, రఫీక్, సోజిర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కెరమెరి: మండలంలోని చింతకర్ర గ్రామంలో సోమవారం ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ దుర్పతబాయిలు సీసీరోడ్డును ప్రారంభించారు. జెడ్పీటీసీ నిధులు రూ.5 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నాయకులు రఘునాథ్, యూనూస్, కుమురం భీంరావు, రాంచందర్, బుచ్చయ్య, గ్రామపటేల్ చిన్ను ఉన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

కెరమెరి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పెందోర్ మోతిరాం అధ్యక్షతన జరిగే మండల సమావేశానికి జెడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు తగు నివేదికలతో హాజరుకావాలని సూచించారు.

దళితుల హక్కుల కోసం పోరాటం


జెండా ఎగురవేస్తున్న నాయకులు

కౌటాల: దళితుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం రాజ్‌కుమార్ అన్నారు. కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ముత్తంపేట గ్రామంలో సంఘం జెండా ఆవిష్కరించారు. నాయకులు అల్లూరి ప్రకాశ్, శంకర్, కనుజీ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

సిర్పూర్(టి): మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన కోట కళావతి అనే మహిళ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి పిల్లలు అనాథలుగా మారారు. కాగా ఎస్సై దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో సిర్పూర్(టి) పోలీసులు చిన్నారులకు ఆర్థిక సాయంతోపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఎల్లప్పుడు సేవలందించేందుకు అందుబాటులో ఉంటామన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలున్నా పోలీసులను సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యే కోనప్ప చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

బెజ్జూర్: మండలంలోని సోమిని గ్రామంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పంద్రం పుష్పలత మాట్లాడుతూ అటవీఅనుమతులు లేక కొన్నేళ్లుగా మండల కేంద్రం నుంచి సోమిని గ్రామానికి వెళ్లే రహదారులపై బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మించకపోవడంతో ప్రజలు రవాణా కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అనుమతులు తీసుకురావడంతో పనులు పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌లు శారద –శేఖర్, మంగ –అనిల్, శంకర్, లావణ్య –శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యన్న, నాయకులు సుబ్బారావు, రామన్న, గణేష్, మల్లాజి, అశోక్, తుకారాం, రామయ్య, బిచ్చు, సంతోష్, శ్యాంరావు, రాజయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి


ఆసిఫాబాద్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, నాయకులు

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో సోమవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మగాంధీ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీడీవో మహేందర్, ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ దుర్పతబాయి, వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాం, సర్పంచ్ బైనాబాయి, ఫార్మసిస్ట్ ఖలీల్ తదితరులు ఉన్నారు.

బెజ్జూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీల కార్యాలయాల ముందు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఆర్యవైశ్య నాయకులు రమేశ్, సంతోష్, మహేష్, నీలేష్, శ్రీనివాస్, శంకరయ్య, పెంటయ్య, పద్మాకర్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామ పంచాయతీల్లో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో గంగాసింగ్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: గాంధీజీ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని గాంధీచౌక్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సోమవారం నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులర్పించారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. వయోవృద్ధుల సంఘం రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.

ఆసిఫాబాద్‌రూరల్: మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవాలని ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబు అన్నారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని డీఈవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్‌వో సుభాశ్, సిబ్బంది సత్యనారాయణ మూర్తి, వెంకటేశ్వర్లు, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యం కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని మోతుగూడతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో గాంధీ జయంతిని నిర్వహించి గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచ్ సువర్ణ, బాపురావు, అరుణ, మాధవి, కార్యదర్శులు రాందాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


కౌటాల: గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

ఆసిఫాబాద్: దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ ప్రాణత్యాగం చేశారని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు ముక్త సురేశ్ అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో వాసవీక్లబ్, వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ప్రమోద్, గుండ వెంకన్న, వాసవీ క్లబ్ అధ్యక్షుడు రవి, శంకర్, శ్రీధర్, అభిలాష్, శంకర్, శ్రీనివాస్, వినేశ్, గిరీశ్, వేణు, శివ, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాగౌడ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు. ప్రభుత్వ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు సునీల్, శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగులు శ్రీరాములు, శంకర్, లింగయ్య, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో..

సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్‌నర్ రమేశ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు బొట్టుపెల్లి ప్రశాంత్‌తో పాటు సంఘ ప్రతినిధులు మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతినిధులు ప్రణయ్, సాయికృష్ణ, మల్లేశ్, తరుణ్, సాగర్ పాల్గొన్నారు.

బాలరక్ష భవన్‌లో..

గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకొని మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్లబ్ ప్రతినిధులు జాతిపిత గాంధీజీ సేవలు కొనియాడారు. క్లబ్ అధ్యక్షుడు ఉబేద్‌బిన్ యాహియా, కార్యదర్శి పుల్లూరి శంకర్, జిల్లా చైర్మన్ నాంపల్లి శంకర్, కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో గల మహాత్మాగాంధీ విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ మల్లికార్జున్‌తో పాటు పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, ఎకిరాల సుగుణాకర్, గుండ వెంకన్న, అహ్మద్‌బిన్ అబ్దుల్లా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కౌటాల: గాంధీజి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కౌటాల సర్పంచ్ వొజ్జల మౌనిశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంఈవో కార్యాలయాల్లో జయంతి నిర్వహించారు. ఎంపీవో మౌనిక, ఉప సర్పంచ్ తిరుపతి, కార్యదర్శి సాయికృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు బాపు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం గాంధీ జయంతి నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని బారెగూడలో గాంధీజీకి నివాళులర్పించారు.

వాంకిడి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజి జయంతిని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మహ్మద్ రహీముద్దీన్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఐ ప్రమీల, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


దహెగాం: నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది


కెరమెరి: పూలమాల వేస్తున్న ఎంపీపీ


బెజ్జూర్: నివాళులర్పిస్తున్న నాయకులు


పెంచికల్‌పేట్: నివాళులర్పిస్తున్న సిబ్బంది


ఆసిఫాబాద్‌రూరల్: డీఈవో కార్యాలయంలో..

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్‌టౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో సైతం అనేక కార్యక్రమాలు చేపట్టారని, పేద మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు వీవీ ప్రసాద్, కౌన్సిలర్లు, చేతన ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఏలుగా నియమించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ మేట్‌లు

వాంకిడి: ఉపాధిహామీ పనుల్లో సీనియర్ మేట్‌లుగా పనిచేస్తున్న తమను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని సోమవారం వాంకిడి గ్రామసభకు హాజరైన ఏపీడీ కుటుంబరావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సమానంగా పనులు చేపడుతున్నామని పదోన్నతులు కల్పించే వరకు రోజువారి కూలీ రూ.272 ఇవ్వాలని కోరారు. సీనియర్ మేట్‌లు గేడం సందీప్, రాజ్‌కుమార్, శ్రీరామ్, చందు, బాజీరావు, శంకర్ ఉన్నారు.

హిందూ ఉత్సవ కమిటీ ఎన్నిక

సిర్పూర్(టి): మండల హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీని సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులుగా తంగెడిపల్లి సంతోష్, దిందు కరుణాకర్‌గౌడ్, మల్కరి ప్రసాద్, తోట మహేష్, అధ్యక్షుడిగా రాపర్తి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా దుర్గ ప్రశాంత్, కారం సాయి, ప్రధాన కార్యదర్శులుగా గంట గోపాల్, గోడమారె ఆశిష్, కోశాధికారి తంగడిపల్లి మహేష్, సహాయ కార్యదర్శులు నేరెళ్ల సాయి, వాజిగి సందీప్, కార్యవర్గ సభ్యులుగా సాయి, నవీన్, సంతోష్, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు.

వన్యప్రాణుల సంరక్షణ కోసం పాటుపడాలి

కెరమెరి: వన్యప్రాణులను సంరక్షించడం మనందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో మజారోద్దీన్ అన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో అటవీ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు.

బెజ్జూర్: వన్యప్రాణుల సంరక్షణ కోసం పాటుపడాలని ఎఫ్ఆర్‌వో దయాకర్ అన్నారు. జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంతో పాటు మర్తిడి, సలుగుపల్లి ఎక్స్‌రోడ్ ప్రాంతాల్లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణులకు హాని కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

తిర్యాణి: వన్యప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మండల అటవీశాఖ ఉపాధికారి సంతోష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అధికారులు మహేందర్, రామ్‌సింగ్ పాల్గొన్నారు.

నార్నూర్: తెలంగాణ అటవీశాఖ పిలుపు మేరకు మండల కేంద్రంలో సోమవారం అటవీశాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ తీశారు. ఎఫ్ఎస్‌వో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ వన్యప్రాణులు, అడవిని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. సిబ్బంది రాజేశ్వర్, ఇమ్రాన్, దేవిదాస్, శివాని, వనిత తదితరులు ఉన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత అని ఎఫ్‌డీవో వేణుబాబు అన్నారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కాగజ్‌నగర్ ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్, డీఆర్‌వో రాస్పల్లి పతెకార్, కాగజ్‌నగర్ ఎఫ్ఎస్‌వో పోశెట్టి, ఎఫ్‌బీవోలు శ్రీకాంత్, విజయ్, కల్యాణ్, రమాదేవి, శిరీష, ఎఫ్ఎస్‌వో తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.


కెరమెరిలో అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్‌వో


బెజ్జూర్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


తిర్యాణి: ర్యాలీ తీస్తున్న అటవీశాఖ అధికారులు

పెంచికల్‌పేట్: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ ఎఫ్ఆర్‌వో ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని అగర్‌గూడ, కమ్మర్‌గాం గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఎస్‌వో జగన్‌మోహన్‌గౌడ్, ఎఫ్‌బీవోలు వెంకటేష్, దినేష్, మహేష్,పాల్గొన్నారు.

సిర్పూర్(టి): సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని చీలపల్లి, సిర్పూర్(టి), జక్కాపూర్, మాకిడి,, మాలిని తదితర గ్రామాల్లో వన్యప్రాణుల సరంక్షణ, అడవుల సంరక్షణ బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ అధి కారి పూర్ణచందర్, సర్పంచ్‌లు యాదగిరి బ్రహ్మయ్య, ప్రభాకర్, చిన్నుబాయి, డిప్యూటి రేంజ్ అధికారి మోహన్‌రావ్, సద్దాం హుస్సేన్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశా వర్కర్ల సమ్మె

ఆసిఫాబాద్‌అర్బన్: ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక దీక్షలు సోమవారం 8వ రోజుకు చేరుకున్నాయి. గాంధీ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, నాయకులు అమరవాణి, పూజదేవత, లక్ష్మి, అరుణ, భారతి, విజయ, లావణ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న ఆశ కార్యకర్తలకు సోమవారం బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్‌చార్జి సోయం చిన్నయ్య మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రామిళ్ల దేవాజీ, నాయకులు పాగిడె ఆశన్న, సతీశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: గాంధీ జయంతి సందర్భంగా సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బాల భారతి హైస్కూల్ నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు సైతం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.


మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని నిరసన

కెరమెరి: తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమ్మెలో భాగంగా సోమవారం మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి వినూత్నంగా నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకుడు ఆనంద్, అనసూయ, స్రవంతి, కవిత, గుణసుందరి, కవిత, సిందుబాయి, విమల, అరుణ, సంగీత, మీరాబాయి, సవిత, ఆశా వర్కర్లు అరుణ, భారతి, సావిత్రి, దుర్పత, నీలాబాయి, లక్ష్మి, లలిత, సరోజా తదితరులు ఉన్నారు.

దహెగాం: డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 21వ రోజుకు చేరింది. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీలు వజ్రమ్మ, జయప్రద, శంకరమ్మ, జ్యోతి, మల్లీశ్వరీ, పద్మ, మమత పాల్గొన్నారు.


దహెగాం: వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అభివృద్ధిపై గ్రామసభలు నిర్వహించాలి

వాంకిడి: గ్రామ అభివృద్ధిపై క్రమం తప్పకుండా గ్రామసభలు నిర్వహించాలని అదనపు పీడీ కుటుంబరావు అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వాంకిడి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఉపాధిహామీ పనులను ఏపీవో శ్రావణ్ కుమార్ వివరించారు. ఎండాకాలంలో పని చేసిన డబ్బులు ఇంకా పడలేదని కూలీలు సభా దృష్టికి తీసుకెళ్లారు. పలు వార్డుల్లో రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఏపీడీకి వినతిపత్రం అందజేశారు. లక్ష్మినగర్ కాలనీలో 200 కుటుంబాలు ఏళ్లుగా నివాసం ఉంటున్నా ప్రభుత్వం వారిని గుర్తించకపోవడంతో కరెంట్ మీటర్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఏపీడీ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ గ్రామ సభలో తెలియజేయాలని, ప్రభుత్వం నుంచి పంచాయతీకి వచ్చే నిధులు, ఖర్చు వివరాలను వివరించాలని పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌ను ఆదేశించారు. సర్పంచ్ బండె తుకారాం, పీఏసీఎస్ చైర్మన్ జబోరే పెంటు, వార్డుసభ్యులు గంగుబాయి, దేవాజీ, గ్రామ పెద్దలు బొట్టుపల్లి జైరాం, దీపక్ ముండె, తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న కుటుంబరావు

వట్టివాగు ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తివేత

ఆసిఫాబాద్‌రూరల్: వట్టివాగు ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు సోమవారం తెలిపారు. ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు ప్రాజెక్టులో చేరిందని, ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పెరగడంతో గేట్లు ఎత్తి 1788 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఉద్యమకారుల ధర్నా

కాగజ్‌నగర్‌టౌన్: హైదరాబాద్ ధర్నా చౌక్‌లో మంగళవారం 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్త సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న కార్మికులు

కౌటాల: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు చేస్తున్న సమ్మె సోమవారం కొనసాగింది. ఈసందర్భంగా వారు బతుకమ్మకు వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కార్మికులకు పెంచిన వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలన్నారు. కార్మికులు దుర్గం లక్ష్మి, శారద, స్వప్న, లహానుబాయి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సిర్పూర్(టి): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ పి.రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. న్యాయవాదులు కిషోర్‌కుమార్, గణపతి, గంట కల్యాణ్, సిర్పూర్(టి) ఎస్సై దీకొండ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.